




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

గురువారం 18 సెప్టెంబర్ 2025


# సర్పంచ్ పదవికి ఫుల్ క్రేజ్...!

**బలమైన అభ్యర్థులు బరిలోకి లేకుండా చేసేందుకు వ్యూహాలు..**

**భారీగా ముట్ట చెప్పేందుకు సైతం సిద్ధపడుతున్న ఆశావహులు**

**గ్రామీణ రాజకీయాల్లో రసవత్తర ముచ్చట్లు**




**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

స్థానిక సమరానికి సమయం ఆసన్నం కావడంతో గ్రామాల్లో రాజకీయ ఒక్కసారిగా మారిపోయింది. అవకాశం కోసం ఎదురుచూస్తున్న ఆశావహులు పవర్ ను దక్కించుకునేందుకు అన్ని దార్ల ను వెతుకుతున్నారు. రాజకీయ పార్టీల గుర్తులపై కాకుండా స్వతంత్రంగా సర్పంచ్ ఎన్నికలు జరిగినప్పటికీ రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా ఈ ఎన్నికలు జరగవంటే అతిశయోక్తి కాదు. వారంలో షెడ్యూల్ విడుదల వు తుందని, ఆ వెంటనే నోటిఫికేషన్ వెలువడుతుందని సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అవుతున్నాయి. మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలుంటాయని కూడా ఆ పోస్టుల్లో వివరాలు వైరల్ అవుతున్నాయి. దీంతో ఆశావహులు ఆగ
మాగం

మిగతా 2 లో..

## బైరాన్ పల్లి అమరుల
# చరిత్ర చెరగనిది

**గ్రామంలో అమరుల స్మారక స్మృతి వనాన్ని నిర్మిస్తాం....**

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.....**

**భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.....**



**మద్దూర్/దూళ్మిట్ట,మెజర్ న్యూస్...**

దూళ్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామ రైతాంగ సాయుధ పోరాట అమరుల చరిత్ర చెరగనిదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విలీనం సందర్భంగా బైరాన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ పార్టీ మాజీ మండల అధ్యక్షుల బండి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతనగా ఏర్పాటుచేసిన రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల సంస్మరణ సభకు వారు హాజరై గ్రామంలోని అమరవీరుల స్తూపం వద్ద చారిత్రాత్మక బురుజు వద్ద అమరవీరులకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్ధరాత్రి నెత్తురు పారిన నేల రజాకారుల ఆగడాలను అడ్డుకున్నందుకు అట్టుడికిన ఊరు బైరాన్ పల్లి అని అన్నారు. రజాకర్ల దాడులను ఎదుర్కొనేందుకు గ్రామ రక్ష దళాలను ఏర్పాటు చేసుకొని రజాకార్లను తరిమికొట్టారన్నారు. 1948 ఆగస్టు 27 అర్ధరాత్రి సుమారు 1200 మంది రజాకారులు భారీ మందు గుండు
సామాగ్రితో బైరాన్ పల్లి గ్రామాన్ని చుట్టుముట్టి

మిగతా 2 లో..



2 లో..

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**విశ్వకర్మ భగవాన్ సృజనాత్మకతకు ప్రతీక : మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**ప్రతి నిర్మాణం వెనుక శ్రమజీవి శక్తి ఉంది: జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య.**

**శిల్పులు సమాజ నిర్మాణానికి మూల స్తంభాలు: టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి**

## ప్రైవేట్ స్కూళ్ల పర్యవేక్షణ పై
# అధికారుల మౌనం

**ప్రతి స్కూల్‌లో ఎన్ని బస్సులు ఉన్నాయో, వాటికి అనుమతులు ఉన్నాయా**

**బస్సులు ఫిట్నెస్‌తో సురక్షితంగా నడుస్తున్నాయా లేదా అనే అనుమానాలు**




**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల రవాణా, విద్యా సౌకర్యాల విషయంలో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి స్కూల్‌కి ఎన్ని బస్సులు ఉన్నాయో, వాటన్నింటికీ అనుమతులు ఉన్నాయా, ఫిట్నెస్ సర్టిఫికెట్‌తో కండిషన్‌లో నడుస్తున్నాయా అన్న విషయంపై సంబంధిత శాఖ అధికారులు ఇప్పటివరకు ఏ
సమాధానం

మిగతా 2 లో..


## చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్ చేయడం
# ఎంతో ఆనందం

**గర్భిణీ స్త్రీలకు హాస్పటల్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది.**

**మాజీ మంత్రి హరీష్ రావు**

**కొండపాక మేజర్ న్యూస్.....**

కొండపాక మండల కేంద్రంలో శ్రీ సత్య సాయి సంజీవని చైల్డ్ హార్ట్ కేర్ సెంటర్లోఏర్పాటుచేసిన హాస్పిటల్ లో 196 మంది చిన్నారులకు ఉచితంగా గుండెఆపరేషన్ చేయడం ఎంతో సంతోషంగా ఉందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు అదేవిధంగా హాస్పిటల్లో గర్భిణీ స్త్రీలకు ఒక హాస్పిటల్ నిర్మిస్తే వారి బాగోగులు బాగుండునని ఆయన సూచించారు సత్యసాయి ట్రస్ట్ వాళ్ళు చేసే గొప్ప కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆడ మాట్లాడారు హాస్పిటల్ కి వచ్చి పిల్లలతో తల్లిదండ్రులతో మాట్లాడడం వారి ఆనందాన్ని




మిగతా 2 లో..

# సర్పంచ్ పదవికి ఫుల్ క్రేజ్...!

(మొదటి పేజీ తరువాయి..)

అవుతు న్నారు. సమయం ఆసన్న మైందంటూ తొంద రపడుతున్నారు. రిజర్వేషన్ డిక్లేర్ కాకున్నా, ఎలక్షన్ నోటిఫికేషన్ రాకున్నా పట్టింపులు లేకుండా బెర్త్ కన్సర్న్ చేసు కోవడానికి పడరాని పాట్లు పడుతున్నారు. రిజర్వేషన్లు తమక నుకూలంగా వస్తే మాత్రం టికెట్ తనకే ఇవ్వాలంటూ ఒత్తిళ్లు షూరూ చేశారు. మహిళలకు రిజర్వేషన్ వస్తే నాయకుల భార్య లను బరిలో నిలిపేందుకు వారిని ఇప్పటి నుంచే మానసికంగా స్తున్నారు. గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ అంటే కనీసం రూ.40 లక్షలు ఖర్చు చేయాల్సిన లున్నాయి. ఇంతకన్నా ఖర్చు ఎక్కువ యినా ఆశ్చర్యం కరహాముల ధరలకు రెక్కలొచ్చి ఆకాశాన్నంటడంతో లున్న ఆసాములు ఎవరూ ఎన్నిక ల్లో అయ్యే భారీ ఏమాత్రం భయపడటం లేదు. అవసరమైతే ఆస్తులు అమ్మైసైనా పోటీలో ఖర్చు చేస్తామని, ఎలాగైనా యనే ధీమాతో పోటీలో దిగేం దుకు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మరో పక్క ఎన్ని కల్లో విచ్చలవిడిగా ప్రజలకు పంచిపెట్టే కన్నా గ్రామానికే అభివృద్ధి పేరుతో ఇస్తే బావుంటుందనే ఆలోచన చేసే వారు గ్రామాభివృద్ధి కమిటీలను మేనేజ్ చేసుకుని వేలం పాటలో పదవులను దక్కించుకునేందుక లి వ్యూహరచనలు చేస్తున్నారు. ఏకగ్రీవ పంచాయతీలకు నజరానాలిస్తామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించడంతో చాలా గ్రామాల్లో గ్రామాభివృద్ధి కమిటీల చొరవతో సర్పంచ్ పదవులు ఏకగ్రీవమయ్యాయి. ఆయా పంచాయతీల్లో లక్షల రూపాయలు చేతులు మారాయి. ఏకగ్రీవమైన పంచాయతీ లకు సర్పంచులు తమ సొంత డబ్బును వెచ్చించి రహస్యంగా జరిగిన వేలం పాటలో పదవులను గెలుచుకున్నారు. ఈసారిక నాడా అదే ఫార్ములాను ఉపయోగించే అవకాశా లకోసం ట్రై చేస్తున్నప్పటికీ ఈసారి పోటీ పెరిగే అవకాశా లుండటంతో సర్పంచ్ పదవికోసం వేలంలో భారీగానే ధర పలికే అవకాశాలున్నాయని ఆశావహులు భయపడు తున్నారు. ఎలక్షన్ లో ఓటర్లకు డబ్బులు పంచుతూ మేనేజ్ చేసే కన్నా ఎక్కువో, తక్కువ వీడీసీలను మేనేజ్ చేసుకుని వేలంలో సర్పంచ్ పదవులను కొనుక్కుంటేనే సౌఖ్యంగా ఉంటుందనే ఆలోచనతో డబ్బున్న ఆసాములు ఉన్నట్లు తెలుస్తోంది. మెదక్ జిల్లాలోని పలు గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ కొనుగోలు కోసం ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. వనపర్తి లోని రూరల్ ప్రాంతంలో కూడా మూడు చోట్ల ఈ ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం.



# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వ శిల్పిగా, దేవ శిల్పిగా మహానగరాలను సృష్టించిన మహోన్నత కర్తగా ఆరాధించబడుతున్న శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ గారి యజ్ఞ మహోత్సవం ( జయంతి ) వేడుకలను బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ, సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహా , జిల్లా కలెక్టర్ పి,ప్రావీణ్య,జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి కలిసి శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి యజ్ఞ మహోత్సవం లో పాల్గొన్నారు.ఈ సందర్భముగా మంత్రి మాట్లాడారు విశ్వకర్మ భగవాన్ మనకు సృజనాత్మకత, శిల్పకళ, కర్మనిష్ఠకు ప్రతీక. ఇంజనీర్లు, కళాకారులకు ఈ రోజు ప్రత్యేక మైన రోజు . భగవాన్ విశ్వకర్మను సృష్టికి మొదటి శిల్పి ,వాస్తుశిల్పిగా భావిస్తారు. నిర్మాణం, వాస్తుశిల్పం, శిల్పకళ, సాంకేతిక నైపుణ్యాల దేవుడిగా పరిగణిస్తారని తెలిపారు .విశ్వకర్మ పూజ రోజును శిల్పులు, ఇంజనీర్లు, కళాకారులు సాంకేతిక రంగంలో పనిచేసే వ్యక్తులకు ప్రత్యేకంగా భావిస్తారు. విశ్వకర్మ జయంతి రోజున ఫ్యాక్టరీలు, వర్క్ షాపులు , పరిశ్రమల్లో వడ్రంగి నుంచి స్వర్ణకారుడు, కమ్మరి, మేస్త్రి, శిల్పి, పూజలు చేస్తారు. ఆయన సృష్టించిన దివ్య నిర్మాణాలు, శిల్పాలు మనకు మార్గదర్శకాలు. కార్మికులు, శిల్పులు, వృత్తిదారులు విశ్వకర్మ సంప్రదాయ వారసత్వాన్ని కొనసాగిస్తూ, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రభుత్వం ప్రతి వృత్తిదారునికి తగిన గుర్తింపు, ప్రోత్సాహం అందించడానికి కట్టుబడి ఉంది. సంక్షేమ పథకాల ద్వారా విశ్వకర్మ వర్గాల అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తుంది మంత్రి పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి అనేది వృత్తిదారుల, శిల్పకారుల పండుగ. సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర అత్యంత విలువైనది. ముఖ్యంగా నిర్మాణ రంగం, యంత్రాల తయారీ రంగాల్లో పనిచేసే కార్మికుల భద్రత, సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు. తీసుకుంటున్నామన్నారు.ప్రతి ఇంటి, ప్రతి నిర్మాణం వెనుక శ్రమజీవి శక్తి ఉంటుంది. అలాంటి వృత్తిదారుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ముఖ్యంగా నిర్మాణ రంగం, యంత్రాల తయారీ రంగాల్లో పనిచేసే కార్మికుల భద్రత, సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారుయువతలో నైపుణ్యాభివృద్ధి నిపెంపొందించుకోవాలని , వృత్తులను గౌరవించుకోవాలి. విశ్వకర్మ ఆత్మవిశ్వాసం, అందరికీ ఆదర్శం అని పేర్కొన్నారు.టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి మాట్లాడుతూ %-%విశ్వకర్మ జయంతిని ప్రతి సంవత్సరం శిల్పులు, కార్మికులు, కూలీలు, సాంకేతిక రంగంలో పని చేసే వారు అత్యంత భక్తి, శ్రద్ధలతో నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు. విశ్వకర్మ వృత్తిదారులు, శిల్పులు, కళాకారులు సమాజ నిర్మాణానికి మూలస్తంభాలు. వారికి అవసరమైన సౌకర్యాలు,మార్కెట్ అవకాశాలు కల్పించడమే మన లక్ష్యం. విశ్వకర్మ జయంతి స్ఫూర్తితో అందరూ కృషి, నైపుణ్యాలను పెంపొందించుకుని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ ,మాధురి , జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగదీష్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య , ప్రజా ప్రతినిధులు, అధికారులు ,విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు .

# ప్రైవేట్ స్కూళ్ల పర్యవేక్షణ పై అధికారుల మౌనం

(మొదటి పేజీ తరువాయి..)

ఇవ్వకపోవడం తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తోంది.

**అనుమతులపై క్లారిటీ**

నర్సరీ నుండి 7వ తరగతి, నర్సరీ నుండి 10వ తరగతి వరకు ఏ స్కూల్‌కి ఎలాంటి అనుమతులు ఉన్నాయో ఇప్పటివరకు అధికారుల నుంచి స్పష్టత రాలేదు. విద్యార్థుల సంఖ్య, క్లాస్‌రూమ్ సామర్థ్యం, మరుగుదొడ్లు, బాత్రూం సౌకర్యాలు, క్రీడా ప్రాంగణం వంటి మౌలిక సదుపాయాలపై తనిఖీలు జరగాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**తల్లిదండ్రుల విజ్ఞప్తి**

బస్సుల రవాణా వ్యవస్థపై కఠిన తనిఖీలు చేసి, నిబంధనల ప్రకారం స్కూళ్లు నడుస్తున్నాయా లేదా చూడాలని, అలాగే నాణ్యమైన విద్య, సరైన సౌకర్యాలు అందించేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు సంబంధిత శాఖ అధికారులను కోరుతున్నారు.



# బైరాన్ పల్లి అమరుల చరిత్ర చెరగనిది

(మొదటి పేజీ తరువాయి..)



గ్రామంలోకి ప్రవేశించి దొరికిన వాళ్లను దొరికినట్టు కాల్చి చంపి మరో జలియన్వాలాబాగ్ చేశారన్నారు. గ్రామం బయట శవాల చుట్టూ మహిళలను బతుకమ్మ లాడించారన్నారు. ఈ ఘటనలో 118 మంది గ్రామస్తులు అమరులయ్యారని దీనితోపాటు మండలంలోని కూటిగల్ గ్రామంలోని తూటాల మర్రి వద్ద 30 మందిని ఊచ కోత కోసి చంపారని అన్నారు. అనంతరం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరవీరులకు నివాళులు అర్పించారు. హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం చేయడానికి ప్రధానికి జవహర్ లాల్ నెహ్రూ, వల్లభాయ్ పటేల్ సైనిక చర్య ద్వారా భారత ప్రభుత్వానికి నిజాంలు తలొగ్గి భారత్ లో విలీనం చేశారని అన్నారు. బైరాన్ పల్లి గ్రామంలోని బురుజు వద్ద స్మారక స్మృతి ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. బైరాన్ పల్లి గ్రామ పోరాటంపై ఇక్కడి అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి బురుజును అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని బురుజు వద్ద స్మారక స్మృతిని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బైరాన్ పల్లి గ్రామానికి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అనంతరం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న సమరయోధులను అమరుల కుటుంబాలను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకటాచారి, వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి మద్దూరు మండల మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ మాజీ ప్రధాన కార్యదర్శి మారెళ్ళ భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లు కొమ్ము నర్సింగరావు, దాసరి కళావతి, జిల్లా నాయకులు బోయిని శ్రీనివాస్, జక్కి రెడ్డి సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మద్దూర్ దూళ్మిట్ట, చేర్యాల మండల అధ్యక్షులు మేక మల్లేశం, కోల సాయిలు, కొమ్ము రవి, జిల్లా మహిళా నాయకురాలు నాయకురాలు సందింటి లక్ష్మీ రెడ్డి, వంగ జయా రెడ్డి, మహిళా మండలి అధ్యక్షులు మాజీ సర్పంచులు ఎడవల్లి చంద్రారెడ్డి, కూకట్ల బాలరాజు యాదవ్, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్ చేయడం ఎంతో ఆనందం

(మొదటి పేజీ తరువాయి..)

చూసి ఎంతో సంతోషంగా ఉందో చెప్పడం అని ఆయన అన్నారు ఇక్కడ పనిచేసే ప్రతి ఒక్కరి చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించి సేవ చేస్తున్న వారికి సగం రోగం నయమవుతుందని అన్నారు ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఉచితంగా గుండెఆపరేషన్ చేసి కడుపునిండా అన్నం పెట్టి ర్యాలీ కూడా ఇచ్చి పంపిస్తున్నారని వారు తల్లిదండ్రులు చెబుతున్నారు ప్రజా జీవితంలో అనేక పనులు అత్యంత సంతృప్తిని ఆనందాన్ని కలిగిస్తున్నాయని చిన్నపిల్లల తల్లిదండ్రులు సంతోషాన్ని పెంచేశారు సత్యసాయి హార్ట్ ఇనిస్ట్యూట్ ఏరా కోల్పోవడం ఎంతోమందికి సేవలు అందుతున్నాయని వారు కొనియాడారు పిల్లలకు గుండె ఆపరేషన్ చేసే ఆసుపత్రులను వివిధ రాష్ట్రాల్లో సత్యసాయి ట్రస్టు వారు నిర్వహిస్తున్నారని అలాంటి ఆసుపత్రి ఒకటి ఇక్కడ పెట్టడం చాలా సంతోషం ఆయన అన్నారు మాటల్లో వారికి కృతజ్ఞత చెప్పలేదని ఆయన అన్నారు వివిధ రాష్ట్రాల నుండి ఇక్కడికి వచ్చి చికిత్స చేయించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు పిల్లల ముఖంలో ఆనందాన్ని చూస్తే నాకు కొత్త ఉత్సవం కలుగుతుందని తెలిపారు రెండు లక్షల 60000 మంది పిల్లలకు దేశంలో గుండెసమస్యలతో బాధపడుతుంటే కేవలం 10 శాతం మందికి మాత్రమే వైద్యం అందుతుందని అన్నారు పిల్లలు పడే బాధ శోభ అనుభవించే వారికి తెలుస్తుందని వారు పేర్కొన్నారు ట్రైనింగ్ సెంటర్ ని ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేపడతామని వారి తెలిపారు ఈ భాగస్వాములు ఎంతోమంది పిల్లల ప్రాణాలు కాపాడిన డాక్టర్లు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సిబ్బంది డాక్టర్లు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తూప్రాన్ కు నూతనంగా కోర్టు స్థాపనకు ఈనెల 25 న ప్రారంభం

## వైద్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ఆదేశాలతో తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి



**తూప్రాన్ : మేజర్ న్యూస్**

తూప్రాన్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని భవనాన్ని నూతనంగా మంజూరైన కోర్టుకు అప్పగిస్తున్నామని ఆర్డీవో తెలిపారు, తదుపరి కొన్ని మర్మతులతో త్వరలో కోర్టు ప్రారంభమవుతుంది అని తూప్రాన్ ఆర్డీవో శ్రీ జయ చంద్రారెడ్డి తెలిపారు. గతంలోనే తూప్రాన్ కు కొత్త కోర్టు మంజూరి జరిగిందని, అయితే సరి అయిన వసతి దొరకక కోర్టు ప్రారంభం కాలేదని, దీనికోసం జిల్లా జడ్జ్ గతంలో చాలా ప్రైవేటు మరియు ప్రభుత్వ భవనాలను పరిశీలించారని, చివరికి ప్రస్తుతం ఎంపీడీవో ఆఫీస్ గా ఉపయోగిస్తున్న భవనాన్ని ఖరారు చేశారని ఆర్డీవో తెలిపారు. అయితే కొత్తగా నిర్మాణంలో ఉన్న డివిజనల్ కార్యాలయాల ఉమ్మడి భవనము (ఐ డి ఓ సి)ఇంకా పూర్తి కాలేదని, ఒకవేళ పూర్తి అయినట్లయితే ఎంపీడీవో ఆఫీస్ ని అందులో షిఫ్ట్ చేయడం జరుగుతుందని కోర్టు వారికి తెలపడం జరిగిందనీ, కానీ కోర్టు వారు ఇదే బిల్డింగ్ కావాలి అని చెప్పడంతో, గౌరవ వైద్య శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ ఆదేశాలతో ప్రస్తుతం నిర్మాణంలో ఉండి ఇంకా పూర్తికాని డివిజనల్ కార్యాలయాల సముదాయం(ఐ డి ఓ సి)లో ఎంపీడీవో ఆఫీస్ కు సంబంధించిన గదులను తాత్కాలికంగా పూర్తి చేసి, అందులోకి ఎంపిడిఓ ఆఫీసును షిఫ్ట్ చేయాలని, అలాగే మార్కెట్లో పాత గ్రామపంచాయతీ బిల్డింగ్ లో కొనసాగుతూ వసతులు లేమితో ప్రజలకు ఇబ్బందిగా ఉన్న తాసిల్దార్ కార్యాలయం కూడా అందులోకి మార్చాలని జిల్లా కలెక్టర్ గారు నిర్ణయించారు. మంత్రి గారి సూచనతో తాత్కాలికంగా ఈ రెండు కార్యాలయాల కోసం ఐ డి ఓ సి బిల్డింగ్ లో గదులను యుద్ధ ప్రాతిపదికన అందుబాటులో ఉన్న నిధులతో తయారు చేయిస్తున్నారని, వచ్చే సోమవారం లోపు ఎంపీడీవో ఆఫీసుకు ప్రతిపాదిస్తున్న గదులు తయారవుతాయని ఆయన తెలిపారు. ఐడిఓసి బిల్డింగ్లో మొత్తం 28 ప్రభుత్వ కార్యాలయాలను ప్రతిపాదించారు, అయితే అది పూర్తి కావడానికి ఇంకొంత సమయం ఉన్నందున తూప్రాన్ పట్టణంలో కోర్టును అత్యవసరంగా ఏర్పాటు చేయాల్సి ఉన్నందువల్ల తాత్కాలికంగా ఎంపీడీవో ఆఫీసును మరియు తాసిల్దార్ ఆఫీసును ఈనెల 22 లోపు అందులోకి షిఫ్ట్ చేయడం జరుగుతుందని, ఆ తదుపరి 25వ తారీఖున ప్రస్తుత ఎంపీడీవో కార్యాలయ బిల్డింగును కోర్టు వారికి స్వాధీన పరుస్తామని, ఆ తదుపరి అందులో త్వరలో కోర్టు ఏర్పాటు జరుగుతుందని తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి తెలియజేశారు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఆయన ఈరోజున విలేకరులతో మాట్లాడుతూ మొత్తం 28 ప్రభుత్వ శాఖల బిల్డింగ్ పూర్తి కావడానికి ఇంకొంత సమయం పడుతుందని , బిల్డింగ్ పూర్తయిన తర్వాత ఐడిఓసి బిల్డింగ్ ఇనాగ్రేషన్ మంత్రివర్యుల చేతుల మీదుగా ఉంటుందని తెలియజేశారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**తూప్రాన్ మేజర్ న్యూస్**



తూప్రాన్ పట్టణంలోని బుధవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద ఆర్డిఓ జయచంద్ర రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, మున్సిపల్ కార్యాలయంలో గణేష్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ శ్రీకాంత్, డి.ఎస్.పి కార్యాలయం లో నరేందర్ గౌడ్, తాసిల్దార్ కార్యాలయంలో చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో సతీష్, ప్రాథమిక వ్యవసాయ కేంద్రంలో చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, మండలంలోని ప్రజాపాలన దినోత్సవం మల్కాపూర్, ఇస్లాంపూర్, కల్పన సెక్రెటరీ, వెంకటరత్నాపూర్ కళ్యాణి, ఉమ్మడి మండలంలోని మనోరహాబాద్ గ్రామాలలో ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ కార్యాలలపై జాతీయ జెండాను అధికారులు జాతీయ పథకాన్ని ఎగరవేశారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఆర్ ఐ ప్రేమ్ మున్సిపల్ సిబ్బంది టౌన్ ప్లానింగ్ దుర్గయ్య మున్సిపల్ సిబ్బంది వార్డ్ ఆఫీసర్.,ప్రజా ప్రతినిధులు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, నాగరాజు గౌడ్, సరగల నరసింహులు, అనిల్ కుమార్, మొన్న శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు:



**కొల్చారం మేజర్ న్యూస్**

కొల్చారం మండల కేంద్రమైన కొల్చారం లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం వేడుకలు తాసిల్దార్ శ్రీనివాస్ చారి జెండా ఎగురవేసి వేడుకలను ఘనంగా జరిపారు భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ.. హైదరాబాద్ సంస్థానం మాత్రం మరో 13 నెలల పాటు నిజాం నిరంకుశత్వ పాలనలో మగ్గింది. చివరికి 1948 సెప్టెంబర్ 17న భారత ప్రభుత్వ 'ఆపరేషన్ పోలో' సైనిక చర్య ద్వారా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైంది. దీంతో సెప్టెంబర్ 17ను విమోచన దినంగా పేర్కొంటారు. అయితే, బీఆర్ఎస్ ప్రభుత్వం దీన్ని విలీన దినోత్సవంగా, కాంగ్రెస్ ప్రభుత్వం 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా' జరుపుకుంటున్నారు కాంగ్రెస్ తెలంగాణ గవర్నమెంట్ 17 బుధవారం కొల్చారం మండలం కేంద్రమైన తాసిల్దార్ శ్రీనివాస్ చారి జెండా ఎగరవేసి ప్రజా పాలన గురించి వివరించారు ఈ కార్యక్రమంలో గిరిధావరి ప్రభాకర్ మండల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజు వేడుకలు

**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**



దేశ ప్రధాని నరేంద్ర మోదీ 75వ పుట్టిన రోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌడిపల్లి మండల కేంద్రంలోని బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలకు, వృద్ధులకు, రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ గారి పాలనలో ప్రపంచ దేశాల్లో మన దేశ కీర్తిని చాటి చెప్పిన ఘనత మోదీ గారికి దక్కిందని అన్నారు, పేద మధ్య తరగతి ప్రజల కనీస అవసరాలకు ఉపయోగపడేలా %+టూ% ని తగ్గించిన మోదీ గారికి అభినందనలు తెలియ చేసారుఈకార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్, మండల అధ్యక్షులు రాకేష్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, మైనారిటీ మోర్చా అధ్యక్షులు మోమిన్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు విష్ణు, మండల కార్యదర్శులు బూత్ అధ్యక్షులు ఆంజనేయులు, కృష్ణ, దుర్గేందర్, దిశా కమిటీ మెంబెర్స్ రాజు, యువ మోర్చా నాయకులు రవి, శ్రీశైలం సీనియర్ నాయకులు నర్సిములు, శాకయ్య, హరీష్ గౌడ్, శ్రీకాంత్, గణేష్, లక్ష్మణ్ నాయకులు పాల్గొన్నారు.

# విలేకరిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి



**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**

కౌడిపల్లి మండల ఆంధ్రప్రభ దినపత్రిక రిపోర్టర్ సత్య గౌడ్ తల్లి ఇటీవల మాతృవియోగం చెందింది. బుధవారం మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి మండల పరిధి కన్నారం గ్రామంలో సత్య గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ. ఎమ్మెల్యే వెంట కౌడిపల్లి మాజీ సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర రెడ్డి , పిఏసిఎస్ సొసైటీ వైస్ చైర్మన్ చిలుముల చిన్నంరెడ్డి, ప్రధాన కార్యదర్శి అంపటి సంతోష్ కుమార్, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్, కౌడిపల్లి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మాటూరు శాఖయ్య, రైలాపూర్ మాజీ సర్పంచ్ శేకులు, కాంగ్రెస్ యువ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా, వెంకటేశం తదితరులు ఉన్నారు.

## సభ్యులు ఐక్యంగా ఉండాలి

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**



నీల కంటి సమాజ సభ్యులు ఐక్యంగా ఉండాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేట లో నీల కంటి సమాజం అధ్యక్షుడు నిలకంటి విట్టల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నీలకంఠ సమాజం 30వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.. నీలకంటి సమాజ సభ్యులు ఐక్యంగా ఉండడంతో పాటు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదగాలన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. అఖిలభారత నీలకంఠ సమాజం అధ్యక్షుడు లక్ష్మీ రాజ్యం.. మహిళా అధ్యక్షులు అరుణ ప్రశాంత్.. నిలకంటి సంఘం బాధ్యులు నారాయణ రమేష్ శ్రీశైలం మహిళా సభ్యులు యువకులు తదితరు పాల్గొన్నారు..

## రోగులకు పండ్లు పంపిణీ..

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని బుధవారం పెద్ద శంకరంపేటలో మండల బిజెపి నాయకులు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.. తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని బిజెపి కార్యాలయం వద్ద బిజెపి నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్.. పూర్వ అధ్యక్షుడు కోణం విట్టల్.. నాయకులు సుధాకర్ కృష్ణ సుకుమార్ భూషణం రాజు.. తదితరులు పాల్గొన్నారు..

# ఎరువుల పంపిణీని పర్యవేక్షణ

## జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివ ప్రసాద్



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల కేంద్రంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఎరువుల దుకాణాలు, సొసైటీలను తనిఖీ చేసి అనంతరం రైతు పొలాల్లో పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి కొర్రపాటి శివప్రసాద్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించామని, పంటల స్థితిగతులను ప్రత్యక్షంగా పరిశీలించి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.రైతులకు ఎరువుల కొరత రాకుండా యూరియాను సొసైటీల ద్వారా సమయానుసారంగా పంపిణీ చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. రైతు పంటలకు ఎరువుల సరఫరా సక్రమంగా జరుగుతోందో లేదో క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచారకులు వెంకటలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి గణేష్, విస్తరణ అధికారి ప్రేమ్ రాజ్, కొండాపూర్ సొసైటీ సీఈఓ సిరాజ్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# దుప్పట్లు పంపిణీ చేసిన బిజెపి నాయకులు:



**కొల్చారం మేజర్ న్యూస్......**

కొల్చారం మండల కొంగోడు గ్రామంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేసిన బిజెపి నాయకులు కొంగోడు గ్రామానికి చెందిన బిజెపి నాయకులు గ్రామంలోని నిరుపేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి గ్రామంలో ని స్కూల్ విద్యార్థులకు పరీక్ష ఫ్యాక్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు యాన్నారం యాదగిరి, సాలె సత్యనారాయణ, గూడూరి నాగభూషణం, వంజరి ఏగొండ, తుపాకుల రవీందర్, ఎడ్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన దినోత్సవంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి




**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపల్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన దినోత్సవాన్ని అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కిషన్, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు విద్యార్థులతో కలిసి మున్సిపల్ వీధిలో స్వచ్ఛతాహి సేవ 2025 ర్యాలీ నిర్వహించి ప్రజలకు స్వచ్ఛత అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ...అధికారులకు, మాజీ ప్రజా ప్రతినిధులకు, మున్సిపల్ ప్రజలకు తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ అమరవీరుల త్యాగాల మూలంగానే తెలంగాణకు విముక్తి లభించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం పండుగలా నిర్వహించడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున్, ఆర్వో నర్సింలు, మున్సిపల్ సిబ్బంది, మహేందర్ రెడ్డి, నాయకులు కె. జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, మున్సిపల్ నాయకులు పి. లక్ష్మారెడ్డి, సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాజీ కౌన్సిల్లర్లు గోపాలమ్మ, చంద్రయ్య, నర్సింహా రాజు, మాజి ఎంపీటీసీ రాజు, నాయకులు చంద్రా రెడ్డి, చక్రపాణి, తాహీర్, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, యువజన నాయకులు బషీర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, హెచ్ఎం మంగీలాల్, టౌన్ ప్లానింగ్ అధికారులు పవన్ , మున్సిపల్ సిబ్బంది రవి, దినేష్, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# అధికారం ఎవరికి శాశ్వతం కాదు

## అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తాం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

## కలెక్టర్ ప్రావీణ్య అలా మాట్లాడడం బాధ కలిగించింది ఎమ్మెల్యే మాణిక్ రావు



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు... వారికి మంచిది కాదు ... ప్రభుత్వాలు మారుతుంటాయని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు.కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తే మళ్లీ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడ ఉన్న వదిలేది లేదని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు.

సంగారెడ్డి నియోజకవర్గ సమస్యలపై అదనపు కలెక్టర్ ను కలసిన ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్ మాణిక్ రావు , మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్చింత ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలకు అత్యవసరమైన సమస్యలు గుర్తించి గత ప్రభుత్వంలో నిధులు మంజూరు చేశాం... అభివృద్ధి అడ్డుకునేలా గత ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు రద్దు చేశారు... గత ప్రభుత్వంలో మంజూరు అయినా పనులు ప్రారంభించి , నియోజకవర్గానికి ఎన్ని కోట్ల నిధులు తీసుకొచ్చినా స్వాగతిస్తాం సహకరిస్తాం ... సంగారెడ్డి, సదాశివపేట SDF నిధులు , సంగారెడ్డి, సదాశివపేట మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ,TUFIDC ,MRR గ్రాంట్, ధోభీ ఘాట్, మినీ హజ్ హౌస్ రూ.2 కోట్ల నిధులు, ఎంపీపీ బిల్డింగ్ పెండింగ్ రూ.85 లక్షలు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కోరారు... బేగంపేటలో ఫిషరీస్ బిల్డింగ్ కోసం స్థలం కేటాయించాలని కోరారు... సంగారెడ్డి సదాశివపేట మున్సిపల్ లో పెండింగ్ లో ఉన్న వెజ్ నాన్ వెజ్ బిల్డింగ్ ను పూర్తి చేయాలని కోరారు...సంగారెడ్డి బైపాస్ రోడ్డు పనుల్లో నాణ్యత లోపించింది... నాణ్యతగా రోడ్డు మరమ్మతులు చేపట్టాలి... పలుమార్లు నియోజకవర్గ సమస్యలపై వినతులు ఇచ్చిన ఉపయోగంగా లేదు... అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు... ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లో కాంగ్రెస్ నేతలు ఏకపక్షంగా మంజూరు చేసుకోవడానికి అధికారులు ఏకపక్షంగా సహకరిస్తున్నారు... ఎమ్మెల్యే లు ఉన్న చోట ఉద్దేశ పూర్వకంగా ఆలస్యం చేస్తున్నారు ...

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గారి తీరుపై జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు తీవ్ర అసంతృప్తి ... ప్రజలు ఎన్నుకున్న శాసన సభ్యునికి అవమానపరిచే విధంగా కలెక్టర్ మాట్లాడడం బాధాకరం అని వాపోయారు... ఎమ్మెల్యేకు పూర్తిగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అర్హత ఉంటుంది.. ప్రతిపక్షంలో ఉన్నామని జిల్లా ఇంచార్జి మంత్రి 40 శాతం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఆదేశాలు ఇస్తే కలెక్టర్ ప్రావీణ్య పట్టింపు లేని సమాధానాలు చెప్తున్నారని అన్నారు... ఎక్కడైనా 40 శాతం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని GO ఉందా అని కలెక్టర్ ప్రావీణ్య ఎదురు ప్రశ్నించడంతో బాధ కలిగించిందిని ఆవేదన వ్యక్తం చేశారు... జిల్లా ఇంచార్జి మంత్రి చెప్పినా కానీ కలెక్టర్ లెక్క చేయకపోవడం ఏంటని అన్నారు... నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లో ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది... ఇందిరమ్మ కమిటీలు వేసి... ఇందిరమ్మ ఇళ్లు మొత్తం కాంగ్రెస్ నాయకులకె ఇస్తున్నారు... వారికి అధికారులు మద్దతు ఇస్తున్నారు ...అధికారులు తీరు మార్చుకోవాలని సూచించారు ...

కార్యక్రమంలో జైపాల్ రెడ్డి, బుచ్చిరెడ్డి, సాయి కుమార్, కొండల్ రెడ్డి, ప్రభాకర్, శ్రీధర్ రెడ్డి, విష్ణు తదితరులు ఉన్నారు ....

## అన్న ప్రసాద వితరణ



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సాహితీ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జిల్లా కేంద్ర ఆసుపత్రి ఆవరణలో సాహితీ హాస్పిటల్ ఎండి రాము ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది రోగులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. రాము మాట్లాడుతూ అన్న ప్రసాదం ప్రతి బుధవారం హాస్పిటల్లో రోగులకు ఏర్పాటు చేస్తున్నామని అన్న ప్రసాద వితరణ ప్రారంభించి రెండు సంవత్సరాలు పూర్తయిందని అయ్యప్ప స్వామి దయతో భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తానని తెలిపారు.

## సీఎం సహాయనిధి రూ.2.50000 లక్షల ఎల్ ఓ సి



**కొండాపూర్ మేజర్ న్యూస్**

సైదాపూర్ గ్రామానికి చెందిన మాల అరుణకు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం రూ.2 లక్షల 50వేల ఎల్వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరైంది. టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో ఈ ఆర్థిక సహాయం అందిందని ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు తెలిపారు. పేద ప్రజల అత్యవసర వైద్య అవసరాల కోసం సీఎం సహాయనిధి ఎంతగానో తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, హాజీ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ లోని విశ్వకర్మ భవన్ లో నిర్వహించిన భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకల్లో బుధవారం పాల్గొని విశ్వకర్మ సమాజానికి శుభాకాంక్షలు తెలియజేసిన నా,ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, విశ్వకర్మ సంగం అధ్యక్షులు సత్యం చారి, యువత అధ్యక్షులు మచ్చేందర్ ముదిరాజ్, నాయకులు మాల్గొండ, చింటూ నరేష్ నర్సింలు, విశ్వకర్మ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# విశ్వకర్మ జయంతి వేడుకలు



**గుమ్మడిదల మేజర్ న్యూస్**

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ,దోమడుగు గ్రామంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. బుధవారం తెల్లవారుజాము నుండి యజ్ఞాలు, హెూమాలు , భక్తిశ్రద్ధలతో విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్మల గోవర్ధన్ రెడ్డి హాజరై విశ్వకర్మ సమాజ అభివృద్ధికి చేయూతనిచ్చేందుకు ఎల్లప్పుడూ తాను సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... కార్మికుల పండుగ విశ్వకర్మ జయంతి ఉత్సాహంగా నిర్వహించారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా వృత్తిదారులు ఐక్య ర్యాలీలు నిర్వహించారు. యంత్రాలు వాహనాలకు పూజలు విశ్వకర్మ జయంతి ప్రత్యేకత, సాంస్కృతిక కార్యక్రమాలు శిల్పకళ నృత్యాలు పాటలతో విశ్వకర్మ జయంతి వేడుకలు, సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బ్రహ్మం, రాజశేఖర్, వెంకటేష్ ,రవీంద్ర చారి, ఆంజనేయులు చారి ,లక్ష్మణ్ చారి, దామోదర చారి, సత్యనారాయణ చారి, బ్రహ్మచారి ,తదితరులు విశ్వకర్మ సంఘ సభ్యులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి





**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలో సెప్టెంబర్ 17 సందర్భంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకల సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే సంజీవరెడ్డి స్వగృహం ఎదుట, అలాగే వివిధ కార్యాలయలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో,ఖేడ్ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న నా,ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ 1947 ఆగస్టు 15వ తేదీన దేశానికి స్వతంత్రం వచ్చిన తెలంగాణ స్వాతంత్రం రాక నిజాం పాలనలో మగ్గిపోతున్న సందర్భంగా అప్పటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలో అప్పటి హెూంమాంత్రి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ అధ్యక్షతన నిజాం పాలనపై రజాకర్ల దురగతాలపై సైనిక చర్యగా జరిపి యుద్ధంలో నిజాంను ఓడించి తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛ స్వతంత్రలను ప్రసందించిందని పేర్కొన్నారు అదే విధంగా ఎంతో మంది అమరవీరులతో ఏర్పడి తెచ్చుకున్న తెలంగాణ లో తెలంగాణ ప్రజలు నయా నిజాం కేసీఆర్ నిరంకుశ పాలనను అంతమొందించి ప్రజా పాలనా తీసుకువచ్చిన సందర్భంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నట్టు ఎమ్మెల్యే సంజీవరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో వారి వెంట తదితర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## అగ్నిమాపక శాఖ కార్యాలయంలో ప్రజా పాలన ఉత్సవాలు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సదాశివపేటలోని అగ్నిమాపక కేంద్రంలో స్టేషన్ ఆఫీసర్ బిక్షపతి చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్, రవికుమార్, రవీందర్ ,సాయికుమార్, నరేష్ రెడ్డి, చైతన్యకుమార్, మారుతి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



రాయికోడ్ తో వివిధ గ్రామాలలో బుధవారం నాడు ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా తహాశీల్దార్ కార్యాలయం వద్ద తహాశీల్దార్ ఆశాజ్యోతి, మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ ఎం ఎం షరీఫ్,మండల వనరుల కేంద్రంలో ఎంఇఓ మణయ్య,ఐకేపీ వద్ద ఏపీఎం బాలకృష్ణ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నవీన్,,పోలీస్ స్టేషన్ లో ఎస్సై చైతన్య కిరణ్,మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ సుధాకర్ రెడ్డి, పశు దవాఖాన వద్ద డాక్టర్ పాండ్యన్,గ్రంథాలయం వద్ద పులమ్మ,రైతువేదిక ల వద్ద ఏఈఓ లు,అన్ని గ్రామాల పంచాయతీ కార్యాలయాల వద్ద కార్యదర్శులు, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలలో ప్రిన్సిపాల్,కరస్పాండెంట్ లు,ప్రధానోపాధ్యాయులు,హాస్టల్ లలో వార్డెన్ లు,అంగన్వాడీలలో టీచర్లు, జెండా కట్ట వద్ద బీజేపీ శ్రేణులు తదితరులు మహనీయుల చిత్రపటాలకు పూజాకార్యక్రమాలు నిర్వహించి జాతీయ జెండాను అవిష్కరించి,జాతీయ గీతాన్ని ఆలపించారు.

## ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్**



ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా వట్టిపల్లి మండలంలోని పల్వట్ల గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ జెండా ఆవిష్కరణ చెయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. వీరారెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కె.రవీందర్ కళ్యాణ్, మాణయ్య , అసిఫ్, మొగులయ్య,మాణిక్యం, మాణిక్యం, మాణిక్యం, శ్రీశైలం,.మొగులయ్య, సాయిలు,దశరథ్, .శంకరయ్య మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మార్కెట్ కమిటీ కార్యాలయంలో జాతీయ జెండా ను ఆవిష్కరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ లో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ యొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింహులు, శ్రీ వీరభద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, వైస్ చైర్మన్ గువ్వ భీమన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, మాజీ సర్పంచ్, కేదార్నాథ్ పాటిల్, నాయకులు శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మార్కెట్ కమిటీ సూపర్వైజర్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్**






ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన ఎంపీడీవో సంగ్రామ్ అలాగే మండలంలోని బాచేపల్లి గ్రామంలో ఎమ్ఎన్ఆర్ హాస్పిటల్ డాక్టర్ బృందం క్యాంప్ నిర్వహించి గ్రామ ప్రజలకు వైద్యం అందించినరు అలాగే బాచేపల్లి గ్రామ పరిధిలోని మినీ గురుకుల ఎస్టి బాలికల పాఠశాలలో బుధవారం ఎంపీడీవో ఎంఈఓ వెళ్ళి హాస్టల్ విద్యార్థుల వసతి, చదువు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది అలాగే వారి వసతి మరియు భోజనం సదుపాయం గురించి విద్యార్థులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పబ్బతి రత్నాకర్ రెడ్డి సంఘ డైరెక్టర్లు రవీందర్ గోపాల్ శేఖర్ మరియు ఏవో రమేష్ మరియు ఏఈఓ లు సంఘ సిబ్బంది మాజీ ఎంపిటిసి లింగారెడ్డి నాయకులు రాధా కిషన్ మాజీ సర్పంచ్ పరశురాం పంచాయతీ కార్యదర్శి రమేష్ శ్రీకాంత్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# భవాని మాత దీక్ష స్వాముల పాదయాత్ర

**నిజాంపేట్ మేజర్ న్యూస్**





నిజాంపేట మండలంలోని బల్కంచల్క తాండ గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ విశ్వపాలిని జ్వాలాముఖి భవాని శ్రీ సేవాలాల్ మహారాజ్ మహా మందిరం ధర్మకర్త మండలి మూడు లలితా కిషన్ ఆధ్వర్యంలో దీక్ష స్వాములు అందరూ పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు భక్తిశ్రద్ధలతో అర్ధమండలి దీక్షలు కొండాపూర్ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్ చేతుల మీదగా వంద యాభై ఎనిమిది మంది దీక్ష మాల వేశారు వేసిన తరుణంలో 11వ తేదీ భక్తిశ్రద్ధలతో కొండాపూర్ ఆశ్రమం నుండి పాదయాత్రగా వెళ్లి దేవిదాస్ మహారాజ్ వరకు పాదయాత్రగా వెళ్లి అక్కడ రాత్రి నిద్రించి తుల్జాపూర్ భవాని మాతాను దర్శించుకుని అలాగే పౌర దేవి ప్రయాగ్రాజ్ కాశి అయోధ్య మోర ఏక బిరాల్ ప్రతి ఒక్క మందిరాన్ని దర్శించుకుంటూ 18 తేదీన బల్కంచలక తాండకు వస్తున్న భవాని మాత సేవాలాల్ మహారాజ్ దీక్ష దారులు ఈ కార్యక్రమంలో భవాని మాత దీక్ష దారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పబ్బతి రత్నాకర్ రెడ్డి సంఘ డైరెక్టర్లు రవీందర్, గోపాల్, శేఖర్ మరియు ఏవో రమేష్ మరియు ఏఈఓ లు సంఘ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కోర్టు ఆవరణలో కదం తొక్కిన న్యాయవాదులు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**




అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ కోరుతూ బుధవారం సంగారెడ్డి కోర్టు ఆవరణలో న్యాయవాదులు 48 గంటల నిరసన దీక్ష చేపట్టారు. మొదట జిల్లా పరిషత్ ఆవరణలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి అలాగే ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని  సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి తమ దీక్ష ప్రారంభించారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణకై అడ్వకేట్ ప్రొటెక్షన్ ఆక్ట్ వెంటనే అమలు చేయాలని సంఘవిద్రోహ శక్తుల నుంచి న్యాయవాదులను, జడ్జిలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో న్యాయవాదులు పెద్ద ఎత్తున ర్యాలీతో నిరసన చేపట్టారు. అయితే ఈ నిరసన కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేసి న్యాయవాదులను స్టేషన్ కి తరలించారు.




## పుట్టినరోజు వేడుకలు వద్దు ఎమ్మెల్యే విజ్ఞప్తి...

**పటాన్ చేరు మేజర్ న్యూస్**



పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఈ ఏడాది తన పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉంటానని  ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ...తన పెద్ద కుమారుడు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి మరణం అనంతరం పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవద్దని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన  తెలిపారు.తన అభిమానులకు, నియోజకవర్గ వ్యాప్తంగా ఎటువంటి వేడుకలు నిర్వహించవద్దని ఫ్లెక్సీలు , కేక్ కటింగ్ లు ఏర్పాటు చేయవద్దని ఆయన కోరారు. కుల మతాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం భగవంతుని ప్రార్థించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తన పుట్టినరోజున సన్నిహితులతో కలిసి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొనడం జరుగుతుందని, ఆయన తెలిపారు.ప్రజల ఆశీస్సులు ఆశీర్వాదాలు తనకు నిజమైన బహుమతి,అని ఆయన అన్నారు. ప్రకృతిని కాపాడండి ఫ్లెక్సీలకు నో చెప్పండి. అంటూ తన అభిమానులకు నియోజకవర్గ ప్రజలకు ఆయన సూచనలు చేశారు.

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా అధికారులకు సన్మానించిన మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ఇందూర్ గ్రామంలో మంగళవారం నాడు తెలంగాణ ప్రజాపాలన సందర్భంగా టీచర్లు కు మరియు అంగన్వాడీ టీచర్ కు పంచాయతీ కార్యదర్శి కి వారికి ఘనంగా సన్మానించారు గ్రామంలో మీ సేవలు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి అందిస్తున్న సేవలు మరువలేనివీ అని కొనియాడారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పండుగల్లో భద్రత కట్టుదిట్టం చేసుకోండి




## పోలీసుల హెచ్చరిక...

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలు, నూతనంగా వెలిసిన కాలనీల ప్రజలు దసరా పండక్కి ఊరు వెళ్తే జాగ్రత్తలు తప్పనిసరి పాటించండి, అమీన్పూర్ సిఐ నరేష్,ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు,సిఐ నరేష్ మాట్లాడుతూ... దసరా పండక్కి ఊరికి వెళ్లేవారు తమ అడ్రస్ ఫోన్ నెంబర్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఇవ్వండి, ఇంటి తాళాలు, పూల కుండీలలో, షూ, ర్యాక్స్ డోర్, మాట్స్ కింద పెట్టకండి, డోర్లు కిటికీలు చెక్ చేసుకోండి అన్నీ తలుపులు కిటికీలు సరిగా లాక్ అయ్యాయో లేదో నిర్ధారించుకోండి,రాత్రి వేళల్లో లైట్స్ ఆన్ లోనే ఉంచండి, సీసీటీవీ లేదా స్మార్ట్ కెమెరాలు మొబైల్ లో లైవ్ మానిటరింగ్ ఉండేలా కెమెరా అమర్చండి, మీరు ఊరికి వెళ్తున్నట్టు పక్కింటి వారికి తెలియజేయండి ఏదైనా అనుమానస్పదంగా కనబడితే మీకు సమాచారం ఇచ్చేలా వారికి తెలియజేయండి. విలువైన వస్తువులు బ్యాంక్ లాకర్ ల్లో పెట్టండి డాక్యుమెంట్స్ సురక్షితంగా ఉంచండి,దసరాకు గ్రామాలకు వెళ్లే కాలనీ ప్రజలు పోలీస్ స్టేషన్లో సమాచార ఇస్తే రాత్రి సమయంలో పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

## రోడ్డుపై వరి నాట్లు వేసిన బిఆర్ఎస్ నాయకులు

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపాలిటీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి ఏ ఒక్క రూపాయి పని కూడా చేయలేదని నారాయణఖేడ్ బైపాస్ రోడ్ లో ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలలో నీరు ఆగి పట్టణ ప్రజలకు తీవ్రంగా ఇబ్బందులు గురవుతున్నారని బుధవారం రోడ్డు పైన వరి నాట్లు వేసి నిరసన తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్ మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు లాయక్, గోపాల్, మనూర్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, ఖేడ్ మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్, మాజీ సర్పంచ్లు సంగప్ప, సంజీవ్ మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్ నాయకులు మాల్గొండ, బషీర్ విఠల్, రాజు ముదిరాజ్ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన కుస్నూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బస్వరాజ్ పటేల్ జన్మదిన వేడుకలు



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కుస్నూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బస్వరాజ్ పటేల్ యువ నాయకులు గారి జన్మదిన వేడుకలు ఘనంగా అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మరియు మండల బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మరియు మిత్ర బృందం కేక్ కట్ చేసి శాలువా తో సన్మానం చేసి జన్మదిన  శుభాకాంక్షలు తెలియజేసి  నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని దీవించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నా జన్మదినాన్ని పురస్కరించుకొని నన్ను ఆదరించిన ఎమ్మెల్యే గారికి మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొని దీవించారు

# రాయికోడ్ లో ఘనంగా ప్రధాని నరేంద్ర నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు



**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ తో పాటు పలు గ్రామాలలో బుధవారం నాడు భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను మండల బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు,ముందుగా బీజేపీ మండలాధ్యక్షుడు నాగరాజ్ ఆధ్వర్యంలో రాయికోడ్ లోని భద్రకాళి సమేత వీరభద్రేశ్వర ఆలయంలో అభిషేకం, పూజాకార్యక్రమాలు నిర్వహించి వీరభద్రేశ్వర కమాన్ వద్ద,వివిధ గ్రామాలలో కూడలిల వద్ద బాణసంచా కాలుస్తూ ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు..




**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**

విశ్వకర్మ జయంతి పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలో బుధవారం విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.. స్వర్ణకార సంఘ భవనంలో విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు హెూమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. అందరికీ అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం బాధ్యులు బాయికాడి నర్సింలు.. సంతోష్ కుమార్.. రాములు.. నరసింహ చారి.. మహేష్.. అధిక సంఖ్యలో స్వర్ణకార సంఘం బాధ్యులు పాల్గొన్నారు...

## మండలంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు...

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**



పెద్ద శంకరంపేట మండలంలో ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలో తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ శ్రీనివాస్.. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో షాకీర్ అలీ.. ఎంఈఓ కార్యాలయం వద్ద మండల విద్యాధికారి వెంకటేశం. ఆయా కార్యాలయం వద్ద అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. నాయకులు మురళి పంతులు ఆర్యన్ సంతోష్ కుమార్ సుభాష్ గౌడ్ లక్ష్మణ్ పున్నయ్య ఈవో వెంకట రాములు తదితరులు పాల్గొన్నారు...

## ఇండ్లు కూల్చివేత



**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్ మున్సిపాలిటీలోని మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీలోని వాళ్లు వార్డులలో శిఖలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి మున్సిపాలిటీలోని అల్లాపూర్ గ్రామంలో పాలు ఇళ్లను కూల్చివేశారు ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ దుర్గయ్య, మహేష్, సురేష్, ఎం సురేష్, తదితరులు పాల్గొన్నారు, మున్సిపాలిటీలోని ఒకటో వార్డులో వంద రోజుల ప్రణాళికలో భాగంగా శ్రమదానం నిర్వహించారు మున్సిపల్ వాట్ ఆఫీసర్లు జూనియర్ అసిస్టెంట్లు బాలకృష్ణ తో పాటు వాడు ఆఫీసర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు,

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి



### తాహసిల్దార్ కు వినతి పత్రం

**రామాయంపేట మేజర్ న్యూస్**

ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు అందిస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని నిజాంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు తాహసిల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. మండలం నూతనంగా ఏర్పడినప్పటి నుండి మండలంలో ఏర్పడిన ప్రధాన సమస్య జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కాబట్టి ఈ విషయాన్ని జిల్లా అధికారులు దృష్టికి తీసుకువెళ్లాలని తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. త్వరలో ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అజ్గర్, ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్, కోశాధికారి సిద్ధ రాములు, సహాయ కార్యదర్శి బాలరాజ్, సలహాదారులు భరత్ రెడ్డి, బండారీ చంద్రం, స్వామి, సంజీవ్ ఉన్నారు.

## సిఎస్సి కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర రాష్ట్ర అధికారులు:

**కొల్చారం మేజర్ న్యూస్.......**



మెదక్ జిల్లా కొల్చారం మండలం కేంద్రంలోని శివ సాయి కమ్యూనికేషన్ లోని సిఎస్సి కామన్ సర్వీస్ సెంటర్ నీ సందర్శించిన కేంద్ర రాష్ట్ర అధికారులు సి ఎస్ సి లో గల వివిధ సర్వీస్ల పట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు సి ఎస్ సి సెంటర్ కు వచ్చిన వినియోగదారులను సిఎస్సి సర్వీసులు కలిగించే సేవలను అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి అమిదాల రాజు కేంద్ర రాష్ట్ర అధికారులు సంధ్య డాక్టర్ విగ్నేష్ సిఎస్సి సెంటర్ సిబ్బంది వడ్ల శివకుమార్ మన్నే దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్ల పంపిణీ

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి శ్రీ సాయి నర్సింగ్ హెూమ్ హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు సిద్ధరాంరెడ్డి, కిషన్ మెర్చా ఆకుల రమేష్,నరేష్ మహంకాళి, సందీప్ గౌడ్, అంజయ్య, జైల్ సింగ్,జాల పోచయ్య,శ్రీనివాస్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం :



**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బదవారం నాడు వెల్మకన్న గ్రామంలోని గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండా జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు మాజీ సర్పంచ్ రాజేందర్, గ్రామ పంచాయతీ వద్ద జాతీయ జెండా పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15వ తేదీన బ్రిటిష్ వాళ్ల నుంచి స్వాతంత్ర్యం లభించినప్పటికీ తెలంగాణ మాత్రం అదనంగా మరో 13 నెలల పాటు నిజాం నిరంకుశ పాలనలో ఉన్నదని, నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ విముక్తి కోసం పోరాటంలో నిజాంకు వ్యతిరేకంగా ఎంతో మంది పోరాటం చేశారని చివరకు నాటి కేంద్ర హెూంమంత్రి ఉప ప్రధాని ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య ద్వారా విముక్తి అయిన రోజు 17సెప్టెంబర్ 1948 అని జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు రాజేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేందర్, మాజీ వైస్ ఎంపిపి నవీన్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, వనమాల రాములు, అశోక్, బాల్ లింగం యాదవ్ బాగులు, రవి సాగర్, శామ్యూల్, గంగా గౌడ్,విఠల్, నవీన్, రాజశేఖర్, ప్రభు, కర్ణం రాములు, ప్రకాష్, కుమ్మరి వెంకటేష్, నాగరాజు, శ్రీనివాస్ లు బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని మండల కేంద్రమైన కౌడిపల్లిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ మురళి, ఎం ఆర్ సి వద్ద ఎంఈఓ బాలరాజ్, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏడిఏ పుణ్యవతి,పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద పిఆర్ డిప్యూటీ ఈ ఈ అమరేశ్వర్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో శ్రీనివాస్, తహసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ కృష్ణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రధాన ఉపాధ్యాయురాలు లలితాదేవి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే మండల వ్యాప్తంగా పాఠశాలల వద్ద ప్రధాన ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రత్యేక అధికారులు, పంచాయతీ సెక్రటరీలు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మాజీ సర్పంచ్ వేంకటేశ్వర రెడ్డి, పిఏసీఎస్ సొసైటీ వైస్ ఛైర్మన్ చిలుముల చిన్నం రెడ్డి, గౌడజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్, ముదిరాజ్ సంగం మండల అధ్యక్షుడు మటూరి శాకయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా, మక్బుల్, పాషా, వెంకటేశం, మాజీ ఏఎంసి చైర్మన్ జగన్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

గురువారం 18 సెప్టెంబర్ 2025

## ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవ పక్షం ( సేవ పక్కవాడ) కార్యక్రమం:




**కొల్చారం మేజర్ న్యూస్.......**

మండల కేంద్రం కొల్చారంలో బుధవారం కొల్చారం మండలలోని కొంగోడ్ గ్రామంలో సేవా పక్షం ( సేవ పక్కవాడ)బీజేపీ కార్యకర్తలు కలిసి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ పిల్లలకి పరీక్ష ప్యాడ్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులు :- జెడ్పి.హెచ్ ఎస్. ప్రధానోపాధ్యాయులు ఇంచార్జి పూర్ణచంధర్ రావు,మాట్లాడుతూ దేశ ప్రధాని నరేద్ర మోడీ నిరంతరం ప్రజల శ్రేయస్సును కోరే ఏకైక ముఖ్యమైన వ్యక్తి నరేంద్ర మోడీ అయన దేశానికి ప్రజలకు పెద్ద ధైర్య రక్షక బటుడు. మొన్న అన్ని దేశాల సర్వే లో నరేంద్ర మోడీ అనే వ్యక్తికి ప్రజలు 75% నెంబర్ వన్ వ్యక్తి అని ప్రజలు అయన చేసిన మంచి పనులను గుర్తించి. అన్ని దేశాలో మంచి బిరుదు తెచ్చుకున్న వ్యక్తి అని ప్రజలు అన్ని సర్వేలు తెలడం జరిగింది.యం పి పి. ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములు, భార్గవి, గ్రామ సెక్రటరీ నగేష్,బీజేపీ నాయకులు యాన్నారం యాదగిరి, సాలె సత్యనారాయణ, గూడూరి నాగభూషణం, వంజరి ఏగొండ, తుపాకుల రవీందర్, ఎడ్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికలు ...



**పాపన్నపేట, మేజర్ న్యూస్:**

మండల కేంద్రమైన పాపన్నపేట లో మెదక్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికలు నిర్వహించారు. వీటిని పాపన్నపేట కాంప్లెక్స్ హెచ్ఎం మహేశ్వర్ ప్రారంభించారు. ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుండి కబడ్డీ క్రీడాకారులు హాజరయ్యారు. ఈ పోటీలలో బాల బాలికలను 12 మందేసి చొప్పున 24 మందినీ ఎంపిక చేశారు. వీరు ఈ నెల 25 నుండి నిజామాబాద్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ ఎంపిక కార్యక్రమంలో కబడ్డీ అసోషియేషన్ కార్యదర్శి రమేష్ , ఉపాధ్యక్షులు కుమార్ , జాయింట్ సెక్రెటరీ శ్రీకాంత్ ,రాజా గౌడ్ ,శశికుమార్ రవి ,కోశాధికారి పి.రవి మధు , ఆంజనేయులు ,శ్రీను ,రేణుక ,లాజర్ , గీత ,మీనా తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులకు ఉచిత కళ్లద్దాల పంపిణీ

గజ్వేల్ మేజర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో లయన్స్ క్లబ్ మహతి గజ్వేల్ వారి సహకారంతో గత వారంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో భాగంగా బుధవారం డాక్టర్ స్రవంతి మెగా హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం మాట్లాడుతూ... ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థినులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, ఆరోగ్యం పై అవగాహన పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని చెప్పారు. సమాజానికి ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు లయన్స్ క్లబ్ వారు చేపట్టాలని కోరుతూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ జె.ఉమారాణి, కమలా క్రిస్టియాన, ఐక్యూఏసి కొ ఆర్డినేటర్ ఎమ్ఎమ్ లక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు



**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా గవర్నమెంట్ హాస్పిటల్లో పనిచేస్తున్న హౌస్‌కీపింగ్ మహిళా సిబ్బందికి బీజేపీ తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షులు భూమన్నగారి జనకిరాంగౌడ్ స్వయంగా చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, బీజేపీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. భూమన్నగారి జానకిరామ్ గౌడ్ మాట్లాడుతూ మోదీ గారు తన 11 ఏళ్ల ప్రధానమంత్రి పదవీకాలంలో దేశం ప్రతి రంగంలో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లారు అని అన్నారు. పేదల సంక్షేమం కోసం జన ధన్, ఉజ్వల, ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్, పీఎం ఆవాస్ వంటి అనేక పథకాలు అమలు చేశారనీ అన్నారు. రైతుల కోసం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, సాధారణ ప్రజల కోసం ఉచిత గ్యాస్ కనెక్షన్, ఆరోగ్య బీమా వంటి పథకాలు అమలుచేసి కోట్లాది ప్రజలకు మేలు చేశారన్నారు. డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారు అని తెలిపారు. అలాగే మోదీ గారు ప్రపంచ వేదికపై భారత్‌ను గౌరవనీయ స్థానంలో నిలబెట్టారన్నారు. దేశాన్ని ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చారన్నారు. దేశ భద్రతను బలపరిచారన్నారు. ఆధ్యాత్మిక, సాంస్కృతిక రంగాల్లో కాశీ విశ్వనాథ్ కారిడార్, రామ మందిరం వంటి కలలను సాకారం చేశారు అని అన్నారు. ఈ రోజు మోదీ గారి 75వ జన్మదినం సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు, సంకల్పించుకున్నాం అని అన్నారు. ఆయన దీర్ఘాయుష్షుతో దేశానికి మరిన్ని సంవత్సరాలు సేవ చేయాలని కోరుకుంటున్నాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ కౌన్సిలింగ్ మెంబర్ సంఖ్య యాదగిరి, బీజేపీ సీనియర్ లీడర్ జంగంపేట సాయిబాబా గౌడ్, మున్సిపల్ జనరల్ సెక్రటరీ పోతరాజు శరత్ , బిజెపి నాయకులు సచిన్ గౌడ్, బాబు, సిద్ధిరాములు యాదవ్, రావెల్లి నవీన్, పశుల మహేష్ తో పాటు బీజేపీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మోదీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు:



**కొల్చారం మేజర్ న్యూస్.......**

కొల్చారం మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ప్రతి సంవత్సరం భాద్రపద మాస శుక్ల తృతీయన విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. శ్రీ విశ్వకర్మ మహర్షి దేవశిల్పి, విశ్వనిర్మాతగా ప్రసిద్ధి చెందారు. లోకంలో సృష్టి శక్తి, నిర్మాణ వైభవం, శిల్పకళ, వాస్తుశాస్త్రం ఇవన్నీ ఆయన కృప ప్రసాదమే.విశ్వకర్మ మహర్షి స్వర్గం, ద్వారక, హస్తినాపురం వంటి అనేక అద్భుత నగరాలను నిర్మించినవారని పురాణాలు చెబుతున్నాయి. ఆయన స్మరణతో ప్రతి కర్మలో నైపుణ్యం, సృజనాత్మకత, శ్రద్ధ కలుగుతుందని నమ్మకం.ఈ జయంతి సందర్భంగా కొల్చారం గ్రామం లో విశ్వకర్మ జయంతి ఘనంగా నిర్వహించటం జరిగింది, మండల అధ్యక్షులు వడ్ల ప్రభాకర్ చారి మరియు గ్రామ అధ్యక్షులు కమ్మరి దుర్గపతి చారి మాట్లాడుతూ...మనమందరం శ్రమను గౌరవిస్తూ, పనిని పూజలాగా భావిస్తూ, నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని సంకల్పం చేసుకుందాం. విశ్వకర్మ ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో శ్రేయస్సు, సృజనాత్మకత, సమృద్ధి నిండాలని కోరుకుంటున్నాం అని చెప్పారు, అలాగే విశ్వకర్మ విగ్రహం ను భాగ్యనగర ట్యాంక్ పై నెలకొల్పాలని తెలిపారు, విశ్వకర్మ జయంతి అంటే కేవలం ఒక కులానికి కాకుండా యావత్ ప్రపంచాన్ని సంబంధించింది అని అందరూ జయంతి ఉత్సవాలను జరుపుకోవాలని తెలిపారు, అలాగే జగతికి సృష్టికర్మ అయినటువంటి విశ్వకర్మ జయంతి రోజును సెలవు దినం గా ప్రకటించి ప్రభుత్వమే అధికారికంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలను జరపాలని కోరడం జరిగింది , ఈ కార్యక్రమంలో లో గ్రామ విశ్వకర్మ సభ్యులు కమ్మరి దశరథం చారి, వడ్ల నర్సింలు చారి, వడ్ల కృష్ణమూర్తి చారి,వడ్ల సిద్దయ్య చారి,వడ్ల వీరస్వామి చారి, వడ్ల బ్రహ్మం చారి, కమ్మరి హరీష్ చారి, వడ్ల ఎల్లయ్య చారి, కమ్మరి అశోక్ చారి, కమ్మరి శ్రీహరి చారి, కమ్మరి ఈశ్వర్ చారి, కమ్మరి లక్ష్మణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



మద్దూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మద్దూరు మండల అధ్యక్షులు మోకు ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 76వ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బాణ సంచాలు పేల్చి, కేక్ కట్ చేసి ప్రధాని నరేంద్ర మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల ఆశీర్వాదంతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని నిండు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, బూత్ అధ్యక్షులు బోడపట్ల వినయ్, కుమార్, పైసా బాలకృష్ణ, శ్రీకాంత్, వడ్ల సాయికిరణ్, కుక్కల కనకయ్య, మేక సుధర్మ, నారదాసు సందీప్, బొల్లు రాజు, ఉపేందర్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భైరాన్ పల్లి అమరుల త్యాగాలు వెలకట్టలేనివి....

**మద్దూర్/దూళ్మిట్ట,మేజర్ న్యూస్...**



దూళ్మిట్ట మండలంలోని భైరాన్ పల్లి గ్రామ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరుల త్యాగాలు వెలకట్టలేనివని డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బాకీ చంద్రబాను అన్నారు. బుధవారం భైరాన్ పల్లి గ్రామంలోని బురుజు వద్ద రైతాంగ సాయుధ పోరాట అమరులకు డిటిఎఫ్ జిల్లా నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన 118 మంది అమరుల ఆశయాలను కొనసాగించాలని ఉన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగిన విరోచిత పోరాటం భావితరాల కోసం పాఠ్యాంశాల్లో చేర్చాలని అన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ యువత పేద ప్రజల పక్షాన నిలబడి సమాజ చైతన్యానికి పాటుపడాలని సూచించారు. డి టి ఎఫ్ జిల్లా బాధ్యులు రాములు, నరసింహులు, మల్లేశం, వివిధ సంఘాల బాధ్యులు తిరుపతిరెడ్డి, నరసింహులు, ఇంద్రసేనారెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగానరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు.....

**కొండపాక ,మేజర్ న్యూస్....**



భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను బుధవారం మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలోమండల బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు.అంతకుముందు నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ఆకాంక్షిస్తూ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు మోడీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తాన్ని అందించారుజన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సత్యం సీనియర్ నాయకులు రామస్వామి నారాయణరెడ్డి స్వామి ప్రశాంత్ బిక్షపతి రాజు లింగంగౌడు తిరుపతి పాండు బాబు సురేష్ ఆంజనేయులు భాస్కర్ సంధ్య భవాని తదితరులు పాల్గొన్నారు

## వర్గల్ క్షేత్రానికి ఈ నెల 22న ఎమ్మెల్సీ కవిత రాక

**గజ్వేల్ మేజర్ న్యూస్**

ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యా సరస్వతి శరన్నవరాత్ర మహోత్సవాల ఆహ్వాన పత్రికను బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు అందజేశారు. ఈ మేరకు ఆమె ఈనెల 22వ తేదీన జరగనున్న అంకురార్పణ మహోత్సవానికి హాజరు కానున్నారు. మొదటగా శ్రీ విద్యా సరస్వతి క్షేత్రంలో కవిత ప్రత్యేక పూజలు నిర్వహించి కంకణ ధారణ కార్యక్రమంలో పాల్గొననున్నారు.



# కన్నుల పండుగగా విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవవం

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట

వైభవంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

- వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహణ
- ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు



**గజ్వేల్ మేజర్ న్యూస్.**

విశ్వకర్మ జయంతి అనేది హిందూ దేవుడు దైవిక వాస్తు శిల్పి అయిన విశ్వకర్మ పుట్టినరోజు నిర్వహించే పండుగ. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న విశ్వకర్మ పూజ నిర్వహిస్తారు. హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మ స్వయంభుగా ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడ్డాడు. సిద్ధిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని బ్రహ్మంగారి గుట్టపై బుధవారం నాడు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట తో పాటు విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేకువ జమున 3 గంటల నుండి వీరబ్రహ్మేంద్రస్వామి బాలాలయం వద్ద గణపతి పూజ స్వస్తి పుణ్యవచనము, గణపతి, నవగ్రహ హెూమం, వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, ఉమ్మడి మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వకర్మలు అద్భుతమైన నైపుణ్యం కలవాలని తమలోని అద్భుతమైన కలను ఎన్నో శతాబ్దాల కిందటే ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. అనంతరం వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడు దేవతలతో సహ అన్నింటిని సృష్టించారని ప్రతమ్మ దేవుడు విశ్వకర్మ భగవానుడేనని అన్నారు. గజ్వేల్ మున్సిపాలిటీలోని బ్రహ్మంగారి గుట్టపై బాలాలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహాన్ని ప్రతిష్టించడంతోపాటు, అందరి సహకారంతో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నామన్నారు. భవిష్యత్తులో బ్రహ్మంగారి ఆలయాన్ని మరింత ఉన్నతంగా నిర్మించడానికి నిత్యం దాతల సహకారంతో కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఆలయాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు కొక్కొండ శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షుడు అరుణోజు లక్ష్మణాచారి, ఉపాధ్యక్షుడు గడియారం స్వామి చారి, కోశాధికారి గడియారం నాగరాజు చారి, ప్రచార కార్యదర్శి అరుణోజు శ్రీనివాసచారి, భాస్కరచారి, మన్మయ సంఘం అధ్యక్షుడు గడియారం వెంకటాచారి, ఉపాధ్యక్షుడు గడియారం వెంకటేశం చారి, ప్రధాన కార్యదర్శి విఠలాచారి, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండా పోరాటం ఫలితంగానే...హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం

**గజ్వేల్ మేజర్ న్యూస్.**

భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని సిపిఎం పార్టీ సిద్ధిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. సిపిఎం పార్టీ గజ్వేల్ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలోని నైజాం సర్కార్ కు వ్యతిరేకంగా 1946 నుండి 1951 వరకు సాయుధ రైతాంగ పోరాటం తెలంగాణ ప్రాంతంలో నిర్వహించడం జరిగిందని అన్నారు. నీ బాంచన్ దోర కాళ్ళు మొక్కుతా అన్న సాధారణ ప్రజలు తుపాకులు ఎక్కిపెట్టి, గుత్పలు, గొడ్డడ్లు, కొడవళ్లు, కారంపొడితో స్త్రీ పురుషులు భేదం లేకుండా ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం 3000 గ్రామాల్లో పది లక్షల ఎకరాల భూములను పంచి, గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటు చేశయని, 4000 మంది సాయుధ పోరాటంలో అమరులయ్యారని అన్నారు. జనగామ తాలుకలో విష్ణురు రామచంద్రారెడ్డి 1,50,000 ఎకరాల భూములు, సూర్యాపేటలో జెన్నా ప్రతాపరెడ్డి లక్ష ఎకరాల భూములు కలిగి ఉన్నాడని అన్నారు. ఖమ్మం తాలూకాలో 1 లక్ష ఎకరాల దొర కలిగి ఉన్నాడని, వారి భూమిలో ప్రజలందరూ వెట్టిచాకిరి చేస్తూ ఇతర వృత్తి వాళ్ళు ఉత్తి పనులు ఉచితంగా చేస్తూ, మహిళని సైతం దొర బిడ్డలతో పాటు అత్తవారిండ్లకు పంపే వారిని అన్నారు. వివిధ రూపాల్లో వేధింపులకు గురి చేశారని అన్నారు. తెలంగాణలో నైజాం మీరు ఉస్మాన్ అలీ ఖాన్ మద్దతుగా గ్రామాలలో పటేల్ పట్వారిలు అండగా ఉంటూ ప్రజల నుండి పన్నులు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడడం జరిగిందని అన్నారు. ప్రభువు ముస్లిం అయినా షేక్ బందగి, మద్దుమ్ మొయినుద్దీన్, సోయబుల్లాఖాన్ లాంటి ముస్లిం ఉద్యమకారులు, గ్రామాల్లో పేడించిన విష్ణు రామచంద్రారెడ్డి కి జెన్న ప్రతాపరెడ్డికి వ్యతిరేకంగా వ్యతిరేకంగా భీమ్ రెడ్డి నరసింహారెడ్డి మల్లు స్వరాజ్యం, పుచ్చలపల్లి సుందరయ్య, రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి ఆరుట్ల కమలాదేవి ఆరుట్ల రామచంద్రారెడ్డి అనేకమంది వీరులు తమ జీవితాలను త్యాగం చేస్తూ ప్రజల కోసం అంకితం చేశారని అన్నారు. కడివెండిలో దొడ్డి కొమరయ్యను ఊరిగింపు చేస్తుండగా కాల్స్ చంపడం జరిగిందని, చాకలి ఐలమ్మ తన వరి ధాన్యాన్ని ఇంటికి చేర్చడం కోసం సంఘం నాయకత్వంలో ఉద్యమం నిర్వహించి కాపాడుతుందని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం ఆంధ్ర మహాసభ పేరుతో గ్రామ గ్రామాన సభలు నిర్వహిస్తూ ప్రజలు చైతన్యం చేసిందని అన్నారు. దానికి నాయకత్వం వహించింది ఎర్రజెండా కమ్యూనిస్టులు మాత్రమేనని అన్నారు. సాయుధ పోరాటానికి సంబంధం లేని వ్యక్తులు, తెలంగాణ పోరాటానికి, స్వాతంత్ర పోరాటానికి సంబంధం లేని వ్యక్తులు వాస్తవాలు తప్పుగా చిత్రీకరిస్తూ ప్రజల్ని మోసం చేస్తున్నారని అన్నారు. సాయుధ పోరాటం కులమత పోరాటం కాదని వర్గ పోరాటం మాత్రమేనని అన్నారు. ఎర్రజెండా పోరాట ఫలితంగా భారతదేశంలో తెలంగాణ ప్రాంతం విలీనమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సందీటి రంగారెడ్డి, బండ్ల స్వామి, రాజు, ప్రవీణ్, అశోక్ తపాల్గొన్నారు.



## కడవేర్గులో నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**చేర్యాల మేజర్ న్యూస్ ..**

చేర్యాల మండలం కడవేర్గు గ్రామంలో ప్రధానమంత్రి మోడీ పుట్టినరోజు సందర్భంగా బి.జె.పి నాయకులు కేక్ కట్ చేసి విద్యార్థులకు, ప్రజలకు స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం తెలంగాణ విమోచన దినం సందర్భంగా అమరవీరులను గుర్తు చేస్తూ జెండా ఆవిష్కరించడం చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మడికొండ శ్రీనివాసరావు, చేర్యాల మండలం బిజెపి ఉపాధ్యక్షులు బయ్యారం యాదగిరి గౌడ్, సీనియర్ నాయకులు చల్ల బాల్ రెడ్డి, జాలిగామ రమేష్, గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోడీ 75 వ జన్మదిన వేడుకలు

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**



ప్రపంచం మెచ్చిన నాయకుడు ప్రధాని మోడీ అని, ఆయన నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకువెళ్తుందని బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు అన్నసారం సురేష్ గౌడ్ అన్నారు. మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం పుల్లూరు బండ లక్ష్మీ నరసింహ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామ పీహెచ్సీ లో డాక్టర్ల ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ముత్తినేని రాజు, పాపన్నగారి సురేష్ గౌడ్, తాడెపు శ్రీనివాస్, స్వామి, చింటు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని బండచర్లపల్లి స్టేజ్ వద్ద జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ పోలో' పేరిట పోలీస్ యాక్షన్ చేపట్టిన సర్దార్ వల్లభబాయ్ పటేల్ ధీరత్వంతో భారత సైన్యం చేతిలో ఓడిన నిజాం 1948 సెప్టెంబర్ 17న లొంగిపోవడంతో తెలంగాణకు స్వాతంత్రం వచ్చిందన్నారు.



# దేశసమగ్రతకు మార్గదర్శనం ..

## భిన్నత్వంలో ఏకత్వానికి తెలంగాణ రాష్ట్రం..

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్.



**గజ్వేల్ మేజర్ న్యూస్**

రాచరిక వ్యవస్థ నుండి ప్రజాస్వామిక వ్యవస్థలోకి జరిగిన తెలంగాణ సమాజ పరిణామక్రమం ఈ సెప్టెంబర్ 17 నేటికి 78 వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా గజ్వేల్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా కార్యక్రమంలో భాగంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఈరోజు మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మరియు బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి జాతీయ జెండా వందన సమర్పణ అనంతరం మాట్లాడటం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు ఒక ప్రత్యేమైన రోజు అని చరిత్రలోనే ఒక సుధీనం అన్నారు. నాడు దేశానికి 1947 ఆగస్టులో 15 స్వాతంత్రం సిద్దిస్తే కానీ మన తెలంగాణ రాష్ట్రనికి సెప్టెంబర్ 17 రోజున భారతదేశంలో విలీనం అయిందని దానికి గుర్తుగా నేదు తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం జరుపుకుంటున్నాం అన్నారు. అనేక వీరోచిత పోరాటాల ఫలితంగా తెలంగాణ లోని హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయిందని వారు ఇచ్చిన పోరాటాల కృషి ఆధారంగానే నేడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మళ్ళీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రముగా ఆవిర్భావం జరిగిందని అన్నారు.భిన్నత్వంలో ఏకత్వానికి తెలంగాణా ప్రతీక అని యావత్ భారతదేశానికి చాటి చెప్పేందుకే జాతీయ సమైక్యతా దినోత్సవం జరుపుకుంటున్నామని అని తెలిపారు. నాడు మాజీముఖ్యమంత్రి కేసీఆర్ గత పదేండ్లలో రాష్ట్రం అన్ని రంగాలలో భారతాదేశానికి దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రన్నీ నిలిపారాని అన్నారు. సంక్షేమం , అభివృద్ధి, సహాయం, ఒక ప్రత్యేక విధానంగా సంక్షేమ ఫలాలు ప్రజలకు అందాయని , ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రజల నైతిక అభివృద్ధి ధ్యేయంగా బీఆర్ఎస్ పార్టీ పాలన సాగిందన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల ద్వారా ప్రజలు నైరాశ్యంలో ఉన్నారన్నారు. కాంగ్రెసు పార్టీ ప్రజాపాలన పేరుతో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఆటకెక్కయాని తెలిపారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ రాష్ట్రం నేడు మళ్ళీ వెనుకకు నెట్టేయబడుతుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలేని ఈ ప్రభుత్వన్నీ రైతాంగ పోరాటం మరియు తెలంగాణ రాష్ట్ర ఏర్పటుకు ఇచ్చిన ఉద్యమ స్ఫూర్తితో మరో పోరాటానికి సిద్ధం అవుతాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణ రెడ్డి, మాజీ జడ్పీటిసి పంగ మల్లేశం, ఆకుల దేవేందర్, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి,కౌన్సిలర్లు, గోపాల్ రెడ్డి, , చందు, బాలమని, మల్లేశం, నేతలు రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, బీరప్ప, , హనుమంత రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,నిజామోద్దీన్, వెంకటేష్, శ్రీనివాస్, అసిఫ్, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు.....



**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్....**

భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను బుధవారం కుకునూరుపల్లి మండల బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అంతకుముందు నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ఆకాంక్షిస్తూ రామాలయ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే బిజెపి గద్దెపై జాతీయ జెండాను ఆవిష్కరించిన అనుముల సంపత్ రెడ్డి, కేక్ కట్ చేసి నరేంద్ర మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలోవిశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు నందమూరి కిషోర్ శర్మ, కోరే సంతోష్,పందరి హరీష్,బోనాల రాజు,సదానంద గౌడ్,రాజు గౌడ్,కొప్పునూరు వీరేశం,వీసాల కరుణాకర్,మంద రాజు,గౌరారం కృష్ణ,మంగోల్ స్వామి,లింగం,రాజ్ కుమార్,నాగరాజు,శ్రీను,తూం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పుర కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ....

**దుబ్బాక మేజర్ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం దుబ్బాక పురపాలిక కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో పుర కమిషనర్ రమేష్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పురపాలిక మేనేజర్ శ్రీనివాస్ ఎంఈఓ ప్రభుదాస్ ఎంపీఓ నరేందర్ రెడ్డి వార్డు అధికారులు పురపాలిక సిబ్బంది మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ .

**చేర్యాల మేజర్ న్యూస్ ..**

చేర్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ ,పట్టణ అధ్యక్షులు కర్క తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్రా మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పోతుగంటి రాందాస్, మన్నె సత్య వర్ధన్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శులు పంగ సిద్ధి లింగం, కాలకుంట మనీష్, నాయకులు కుర్రారం బాల నరసయ్య, మడికొండ శ్రీనివాసరావు, ఆవుషేర్ల నర్సింలు, బింగి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు బయ్యారపు యాదగిరి, పట్టణ కార్యదర్శి వెలుగుల వినయ్ కుమార్, నాయకులు కొట్టే చంద్రమౌళి, సయ్యద్ షాదుల్లా, ఆకుల శివయ్య, బిట్ల వెంకటేశం, బీజేవైఎం మండల అధ్యక్షులు యాసరేణి లక్ష్మీపతి, బూత్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, చల్ల బాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, గుంటి రాములు, నిమ్మ లక్ష్మారెడ్డి, చిన్నమల్ల రాజు, ఆకుల దినేష్, గుడ్ల అంజయ్య, ఖాతా నాగరాజు,ముస్త్యాల శ్రీనివాస్, ముష్మీర్ రాజు, మారబోయిన మహేష్,రమేష్,జి.సత్యం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు.....



**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...**

విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని కుకునూరుపల్లి మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బుధవారం విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద విశ్వకర్మ జెండాను పుల్లోజు సుదర్శన్ చారి ఆవిష్కరించారు. పలువురు మాట్లాడుతూ హిందువుల పురాణాల ప్రకారం విశ్వకర్మ స్వయంభుగా ప్రపంచ సృష్టికర్త అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి యాలాల నరసింహచారి,గ్రామ కమిటీ అధ్యక్షుడు సిరోజి నరసింహచారి, యాలాల సత్యనారాయణ, చొప్పదండి అంజనేయులు,శ్రీశైలం, సంతోష్,కొక్కొండ లక్ష్మణ్, వెంకటేశం,ఎర్రోజు రాజు,రామదాసు, గాంధారి శ్రీనివాస్,మధు, పోల్కంపల్లి శ్రీరంగం,రమేష్,కొండయ్య, రాములు,శేఖర్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ కర్మ భగవాన్ ఆరాధన మహొూత్సవం..



**దుబ్బాక మేజర్ న్యూస్:**

దుబ్బాక పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ భగవాన్ ఆరాధన మహొూత్సవ%శీ% పట్టణ స్వర్ణకార సంఘం సభ్యులు పూజా కార్యక్రమం లో పాల్గొనడం జరిగిందని స్వర్ణకార సంఘం అధ్యక్షులు ఎస్పై చారి అన్నారు విశ్వానికి మూలం విశ్వకర్మ ఆరాధన మహొూత్సవానికి స్వర్ణకార సభ్యులు పూజా కార్యక్రమం పాల్గొని భగవాన్ యొక్క తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగిందని స్వర్ణకార సంఘం సభ్యులకు ప్రత్యేకత కృతజ్ఞతలు తెలుపుతున్నానమని అలాగే విశ్వానికి మూలమైన విశ్వకర్మ భగవాన్ ఆరాధన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమములో విశ్వ కర్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## రాజకీయనాయకత్వశిక్షణ తరగతుల వాల్ పోస్టర్ విడుదల...

**దుబ్బాక/అక్బర్ పేట మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని పోతారెడ్డిపేట గ్రామంలో అఖిల్ రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తౌడ సత్యనారాయణ ఈనెల 20,21 దుబ్బాకలో జరగబోయే రాజకీయ నాయకత్వ శిక్షణ తరగతుల వాల్ పోస్టర్ ను బుధవారం రోజున విడుదల చేశారు. ఈ సందర్భంగా తౌడ సత్యనారాయణ మాట్లాడుతూ మానవసేవనే మాధవసేవ అన్నారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులకు యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని రాజకీయాల్లోకి వచ్చి సేవ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## 14వ వసంతంలోకి అడుగుపెట్టిన ఐఐటి చుక్కా రామయ్య ఇష్టా విద్యాసంస్థలు.

**పటాన్ చెరు మేజర్ న్యూస్....**



ఐఐటి చుక్కా రామయ్య ఇష్ట విద్యాసంస్థలు 13వ వసంతం పూర్తి చేసుకుని 14వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఇష్టా విద్యాసంస్థలు బీరంగూడ బ్రాంచ్ లో అమేధ హాస్పిటల్ యాజమాన్యం కలిసి ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమంలో ఇష్టా విద్యాసంస్థల సిబ్బంది రక్తదానం చేశారు, ఈ కార్యక్రమానికి అమేధ హాస్పిటల్ డాక్టర్ రాజేంద్ర ముఖ్య అతిథిగా విచ్చేసి రక్తదాన శిబిరం ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజేంద్ర మాట్లాడుతూ ఇష్టా విద్యాసంస్థలు 14వ వసంతంలోకి అడుగుపెట్టినందుకు విద్యాసంస్థల యాజమాన్యానికి శు భాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా మంచి విషయం అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్ కోట మాట్లాడుతూ 13 సంవత్సరాలుగా ఇస్తా విద్యా సంస్థలు వేలమంది విద్యార్థులకు విద్యను అందిస్తుందని,30 మంది తో ఒక బ్రాంచ్ తో మొదలై ఇష్టా విద్యాసంస్థలు ఈరోజు ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో 10 బ్రాంచ్ లు పైగా విస్తరించి నాణ్యత మైన విద్యను అందించడం చాలా గర్వంగా ఉందని,మా విద్యాసంస్థలు ఈ స్థాయిలో ఉండేలా మమ్మల్ని నమ్మిన మా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ముఖ్యంగా మా అధ్యాపక బృందానికి మరియు ప్రత్యక్షంగా పరోక్షంగా మా విద్యాసంస్థకు ఆదరించినటువంటి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఇష్టా విద్యాసంస్థల డైరెక్టర్ కె వినోద్ కుమార్ మరియు అకాడమిక్ ప్రేమ్ కుమార్ 13 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ బ్రాంచ్ ప్రిన్సిపల్ తులసి వైస్ ప్రిన్సిపల్ పవన్ కుమార్ పటేల్ గూడ బ్రాంచ్ ప్రిన్సిపల్ రజిత వైస్ ప్రిన్సిపల్ విజయ్ భాస్కర్ రెడ్డి సంగారెడ్డి బ్రాంచ్ ప్రిన్సిపల్ డాక్టర్ రవికిరణ్ రెడ్డి,విద్యాసంస్థల ఫిజికల్ డైరెక్టర్ డి రమేష్ మరియు వెంకటరెడ్డి అడ్మిన్ వర్ష, హెచ్ ఓ డి వినోద్ కుమార్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## రెండు దుడాలకు జన్మనిచ్చిన బర్రె

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని మాటూర్ గ్రామంలో వింత సంఘటన బర్రె కు రెండు దుడ్యాలు జన్మనిచ్చిన సంఘటన మాటూర్ గ్రామంలో పి శివకుమార్ ఒక నిరుపేద కుటుంబం అయన చిన్నప్పటి నుండి ఆవులు బర్రెలు మేపుతూ కుటుంబాన్ని పోషిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు అలాంటి నిరుపేద కుటుంబంలో గల బర్రె రెండు దుడ్యాలు జన్మనివ్వడంతో ఆయన చాలా సంతోషం వ్యక్తం చేసారు గ్రామంలోని ప్రజలు నిరు పేద కుటుంబం అయినా శివకుమార్ కు ఆదేవుడు ఆశీస్సులు ఇలాగే ఎల్లవేళలా ఉండాలని చూడటానికి వచ్చిన ప్రతి ఒక్కరు ఆశీర్వదించారు

## గ్రామంలో ప్రజా పాలన దినోత్సవం.

**వట్టిపల్లి సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ,అన్ని గ్రామ పంచాయతీలలో (తెలంగాణ విమోచన దినోత్సవం)( ప్రజాపాలన దినోత్సవం) సందర్భంగా త్రివర్ణ పతాకం ఎగురవేసి నారు. తెలంగాణ సాయుధ అమరవీరులను స్మరించుకున్నారు. సర్దార్ వల్లభాయ్ పాటిల్ ను గుర్తుచేసుకున్నారు .ఇది నిజాం పాలన నుండి ,తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగిన రోజు .(నా దేశం భారతదేశం )అని గర్వంగా ప్రతి పౌరుడు నినదించిన రోజు. తెలంగాణ చరిత్రలో ,ఈ తేదీ సువర్ణాక్షరాలలిఖితం. ఖాసిం రజ్వీ లాంటి రజాకార్ నాయకుల అరాచకాలకు తెరపడింది. రాజుల పాలన, దొరల పాలన, భూస్వాముల పాలన, నవాబుల పాలన అంతమైనది. రైతులు భూములపై సర్వహక్కులు పొందినారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సిబ్బంది ,నాయకులు, ప్రజలు అందరూ పాల్గొన్నారు.

## పలువురు ఉద్యోగులను సన్మానించిన మాజీఎంపీటీసీ

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ఇందూర్ గ్రామంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాథమిక పాఠశాల, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి,గ్రామస్తులు జాతీయ జెండాను ఆవిష్కరించి,జాతీయ గీతాన్ని ఆలపించారు అనంతరం మాజీ ఎంపీటీసీ వీణ రాణి మహంకాళి పంచాయతీ కార్యాలయంలో ఉపాధ్యాయులను,పంచాయతీ కార్యదర్శి ని,ఆరోగ్య సిబ్బంది,అంగన్వాడీ సిబ్బందిని శాలువలతో ఘనంగా సన్మానించడం జరిగింది అని తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా విద్యాసంస్థల చైర్మన్ జన్మదిన వేడుకలు.

**పటాన్ చెరు మేజర్ న్యూస్...**



.ఐఐటి చుక్కా రామయ్య ఇష్ట విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్ కోట జన్మదిన వేడుకలు విద్యార్థులు మరియు విద్యా సంస్థల సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కార్తిక్ కోట మాట్లాడుతూ నా జన్మదిన నా జన్మదిన సందర్భంగా నా యొక్క జన్మదిన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినందుకు విద్యార్థులకు మరియు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.ఘనంగా జన్మదిన వేడుకలు" అంటే అద్భుతంగా, శోభాయమానంగా, ప్రత్యేకమైన విధంగా పుట్టినరోజు జరుపుకోవడం అని అర్థం. అని అన్నారు.

## బిజెపి వర్క్ షాప్ రక్తదాన శిబిరం ఏర్పాటు...

**అమీన్పూర్ మేజర్ న్యూస్**

అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టారెడ్డిపేట ప్రధాన రహదారి చౌరస్తా లో రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపుమేరకు సేవ పక్షం వర్క్ షాప్ కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పాల్గొని రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా అమీన్ పూర్ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ... సామాజిక సేవలో ముందంజ, రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడడమే బిజెపి లక్ష్యంగా శిబిరం ఏర్పాటు, వర్క్ షాప్ సభ్యులు ప్రత్యేక భాగ్యస్వాములై పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. బిజెపి వర్క్ షాప్ సమాజ సేవలో మరో అడుగు, రక్తదాన కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన రక్తదాతలకు జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# స్వచ్ఛతాహి సేవలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి....




**దుబ్బాక మేజర్ న్యూస్:**

ప్లాస్టిక్ రహిత పరిశుభ్రతతో కూడిన స్వచ్ఛ దుబ్బాక సాధనే లక్ష్యంగా పురపాలికను తీర్చిదిద్దుతామని దానిలో భాగంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో పుర ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని దుబ్బాక పుర కమిషనర్ రమేష్ కుమార్ తెలిపారు. స్వచ్ఛోత్సవ్ లో భాగంగా నేటి నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు నిర్వహించనున్న స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పురపాలిక సిబ్బందితో కలిసి పురవీధుల గుండా స్వచ్ఛతా హి సేవా ర్యాలీ నిర్వహించి తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద మానవహారం ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రజారోగ్యాన్ని మెరుగుపరచుకోవడం స్వచ్ఛత సంస్కృతిని పెంపొందించుకోవడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. దానిలో భాగంగా బహిరంగ ప్రదేశాల పరిశుభ్రత పారిశుద్ధ్య సిబ్బందికి ఆరోగ్య శిబిరాల నిర్వహణతోపాటు ఈ నెల 25వ తేదీన ఒకరోజు ఒక గంట కలిసి స్వచ్ఛత (ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్) అనే స్వచ్ఛత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలిక మేనేజర్ శ్రీనివాస్, సీనియర్ అకౌంటెంట్ అనిల్ రెడ్డి వార్డు అధికారులు మెప్మా, పుర సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణా విమోచన దినోత్సవం సందర్భంగా.. జాతీయ జెండా ఆవిష్కరించిన బి జె పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



**దుబ్బాక మేజర్ న్యూస్:**

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా దుబ్బాక చత్రపతి శివాజీ చౌరస్తా వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలిత మే ఈ రోజు మనం జరుపుకుంటున్న తెలంగాణ విమోచన దినోత్సవ మన్నారు. ఈ కార్యక్రమములో బి జె పి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలో ప్రయాణిస్తున్న విద్యార్థులు.

వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.



వట్టిపల్లి మండలం పోతుల బొగుడ గ్రామ శివారులో గల మోడల్ స్కూల్ అండ్ కాలేజ్ లో చదువుకుంటున్న విద్యార్థులు నానా తంటాలు పడి ,బడికి చేరుకోవలసి వస్తుంది .రవాణా సౌకర్యం లేక ఆటోలలో నిలబడి కిక్కిరిసిన విద్యార్థులతో, బ్యాగులను టాప్ పై వేసి ప్రయాణించవలసి వస్తుంది. గట్టుపల్లి ,రాయిపల్లి ,ధన్వార్, ఉసిరిక పల్లి మొదలగు గ్రామాల నుండి బస్సు సౌకర్యం లేదు. నారాయణఖేడ్ డిపో మేనేజర్ దయచేసి ,నారాయణఖేడ్ నుండి సంగారెడ్డి వరకు ఉదయం సాయంత్రం ఒక బస్సు నడిపి, ఇటు ప్రయాణికులకు, అటు విద్యార్థులకు సౌకర్యం కల్పించాలని, తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రయాణికులు కోరుచున్నారు. రాయిపల్లి, వట్టిపల్లి పరిసరాల నుండి ,బోడుమెట్పల్లి జోగిపేట సంగారెడ్డి వెళ్లడానికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నాయి. కావున ప్రభుత్వ అధికారులు. నాయకులు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# విశ్వకర్మ జయంతి మహోత్సవాల్లో పాల్గొన్న పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్

**రామచంద్రపురం మేజర్ న్యూస్**



బీహెచ్ఈఎల్ టౌన్షిప్ లోని విశ్వకర్మ దేవాలయం ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో విశ్వకర్మ జయంతి మహోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గం బి.ఆర్.ఎస్ పార్టీ కోఆర్డినేటర్ శ్రీ ఆదర్శ్ రెడ్డి , భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి గారు పాల్గొన్నారు. అనంతరం తెల్లపూర్‌లోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి గారు మాట్లాడుతూవిశ్వకర్మ మహర్షి సృష్టి కర్తగా, శిల్పకళ, వాస్తు శాస్త్రం, యంత్రాంగాల సృష్టికి ప్రతీకగా భావించబడతారని తెలిపారు. ప్రతి సంవత్సరం భాద్రపద మాసంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా శిల్పులు, వృత్తిదారులు, కర్మచారులు, కార్మిక వర్గం ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా ఉందని పేర్కొన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా సమాజంలో ఉన్న ప్రతి వృత్తిదారునికి, కర్మచారులకు గౌరవం, ప్రోత్సాహం అందించడం అవసరమని, వారందరూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి గారు, ఎక్స్ కౌన్సిలర్లు, విశ్వకర్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పాలన అధికారుల సేవలు సద్వినియోగం చేసుకోవాలి....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



గ్రామ పాలన అధికారుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని మద్దూర్ తహసిల్దార్ ఏజీ రహీం సూచించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ గ్రామ పాలన అధికారిని నియమించిందని వారి సేవలను గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల ప్రజలు రైతులు తమ సమస్యలపై ఎలాంటి మధ్యవర్తులను పైరవీకారులను దళారులను ఆశ్రయించి మోసపోకూడదని సూచించారు. గ్రామ పాలన అధికారులు క్షేత్రస్థాయిలో పనులు చేస్తారని అన్నారు. పైరవీకారులు దళారులు మధ్యవర్తులు చేసే తప్పిదాలు, మోసపూరిత పనుల వల్ల రెవెన్యూ అధికారులపై తప్పుడు ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. గ్రామ పాలన అధికారులు అందించే ఉచిత సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**జహీరాబాద్, మేజర్ న్యూస్**

ప్రజా పాలన దినోత్సవం పురస్కారించుకొని కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ నియోజకవర్గంలో ని కోహీర్, న్యాల్కల్, ఝూరసంగం, జహీరాబాద్ మండలాల పరిధిలోని తహ సిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ లు జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. మున్సిపల్ కార్యాలయం మున్సిపల్ కమిషనర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లలో సీఐలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది పోరాటాల త్యాగ ఫలితమే నేటి ప్రజా పాలన దినోత్సవమని వారు అన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ, మండలాల ప్రజలందరికీ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో పలువురు అధికారులు కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి అండగా సీఎంఆర్ఎఫ్

## బొల్లారం మున్సిపల్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి

**జిన్నారం మేజర్ న్యూస్:**

ప్రభుత్వం పేదల వైద్యానికి అండగా నిలుస్తుందని బొల్లారం మున్సిపల్ సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం బాలాజీ నగర్ కు చెందిన లక్ష్మణరావు అనారోగ్యంతో మెరుగైన వైద్య సహాయం కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన 60 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాండేట్ నీలం మధు ముదిరాజ్ చేతుల మీదుగా బాధితులకు అందజేశారని మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. పేదల వైద్యానికి సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని పేర్కొంటూ నీలం మధు ముదిరాజ్ కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# అమీన్ పూర్‌ల్లో భారీ వర్షం....

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

బుధవారం సాయంకాలం భారీ వర్షం పడింది. వివిధ కాలనీలల్లో కి వరద నీరు రావడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి, ఇంట్లో నుండి బయటకు వెళ్లే ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు,బీరంగూడ నుండి కిష్టారెడ్డిపేట్ వెళ్లే ప్రధాన రహదారి పై ట్రాఫిక్ అంతరాయంతో భారీగా నిలిచిపోయిన వాహనాలు, ఇక్కట్లు పడ్డ వాహనదారులు, గంట– కు పైగా వర్షం పడడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి,ఉరుములు మెరుపులతో దంచి కొట్టిన వర్షం,ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది.